

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

రాజకీయాల్లో మహిళలు, బడుగువర్గాల ప్రాతినిధ్యం పెంచడం ద్వారా సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనమందరం కృషి చేద్దాం.



వాతావరణం
32° 24°-32°
శుక్ర 33° శని 33° ఆది 32°

**FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH**



> పేదరికం లేని సమాజం నిర్మించటమే ఎన్టీఆర్ ఆశయం. ఆ ఆశయ సాధనకోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులన్నీ పునరంకితం కావాలి. ఎక్కడ తెలుగుజాతి వుంటే అక్కడ తెలుగుదేశం పార్టీ వుంటుంది.
> - నారా చంద్రబాబునాయుడు

# కుటుంబానికి ఒకరు

## రాజకీయాల్లోకి రావాలని చంద్రబాబు పిలుపు

రాష్ట్రంలో ప్రతి కుటుంబం నుంచి ఒకరు రాజకీయాలలోకి రావాలి. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రతిఒక్కరూ దీనిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని నివాలర్పించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ తప్పిదాలను ప్రజలు ప్రశ్నించాలని, కార్యకర్తలు పార్టీ కోసం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రజావేదిక కూల్చినప్పుడే జగన్‌ను ప్రశ్నించి వుంటే ఈ పరిస్తితి వుండేది కాదన్నారు. ప్రభుత్వం పదిలక్షల కోట్ల రూపాయలు అప్పు చేసినప్పటికీ కనీసం ఉద్యోగులకు వేతనాలు సైతం ఇవ్వలేని పరిస్థితిలో వున్నదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో 5వందల రూపాయల నోట్లు కనిపించటం లేదని చెప్పారు. డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని జగన్ చూస్తున్నాడని, అయితే డబ్బుతో ఓట్లు వేసే పరిస్తితి లేదన్నారు. పోలీసులు ఇంత దారుణంగా వ్యవహరిస్తున్న పరిస్తితి ఇంతకు ముందెన్నడూ లేదని చెప్పారు. తమ బిడ్డలపై జరిగిన హింసను చూసి మైనారిటీ మహిళలు ఎంతో వేదన అనుభవిస్తున్నారని ఆయన తెలిపారు. వారి బాధను చూస్తుంటే తన గుండె తరుక్కుపోతోందని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో ప్రేరేపిత ఉగ్రవాదం నడుస్తోందని ఆయనారోపించారు. ఎన్టీఆర్ పైనా గతంలో కేసులు పెట్టారని ఆయన చెప్పారు. వాటిని ఎన్టీఆర్ ధైర్యంగా ఎదిరించారన్నారు. ఆ కేసులకు భయపడి వుంటే ఎన్టీఆర్ అసలు రాజకీయ పార్టీ పెట్టేవారే కాదని అభిప్రాయపడ్డారు. సమాజంలో ప్రజల రూపంలో దేవుడిని చూసిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. రాజకీయాలో పెత్తందారులను కాకుండా, చదువుకున్న వారిని తీసుకొచ్చి ఎన్టీఆర్ సీట్లు ఇచ్చారని చెప్పారు. బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడం కోసం 29 యేళ్ళ వయస్సుల్లో యనమల వంటి వారిని క్యాబినెట్‌లోని తీసుకున్న ఘనత టీడీపికే దక్కుతుందన్నారు. టిడిపి హయాంలో సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చినట్లు చెప్పారు.

LISTEN WATCH

**అభిప్రాయం**

ప్రభుత్వం ఎస్సీలకు చెందిన 27 పథకాలు రద్దు చేసిందన్న టిడిపి వ్యాఖ్యలతో ఏకిభవిస్తారా?



94% అవును | 3% కాదు | 3% చెప్పలేం

రేపటి ప్రశ్న : టిడిపివైపు యువత ఎక్కువగా ఆకర్షితులు అవుతున్నట్లు భావిస్తున్నారా?

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబో తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

**చైతన్య దీపిక**




# అబద్ధానికి ప్రతిరూపం జగన్: లోకేష్

అబద్ధానికి ప్యాంటు, షర్ట్ వేస్తే జగన్‌లా కనిపిస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కాండ్రు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బుధవారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధనకోసం తాను ప్రజల ముందుకు వస్తున్నట్లు చెప్పారు. యువగళం పేరుతో ఈ నెల 27 నుంచి పాదయాత్ర తలపెట్టినట్టు తెలిపారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు 400 రోజులపాటు పాదయాత్ర జరుగుతుందని వివరించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక మంగళగిరి నియోజకవర్గంలో 10వేల ఇళ్లు నిర్మించి పేదలకు ఉచితంగా ఇవ్వనున్నట్లు నారా లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు.

దక్షిణ కోస్తా పేజీ 5



బాపట్లలో ఎన్టీఆర్ వర్ధంతి

రాష్ట్రీయం పేజీ 7



సీపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చంద్రబాబుతో భేటీ

ప్రజావాణి పేజీ 9



తెలుగుజాతి గౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్టీఆర్‌దే: షరీఫ్

తెలంగాణ పేజీ 14



రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ హీరోనే: బాలకృష్ణ

చైతన్యరథం

https://www.telugudesam.org/

సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని గొప్పలకు పోతున్న వైసిపి ప్రభుత్వం, అసలు ఈ సంక్షేమ పథకాలకు ఆద్యుడెవరో తెలుసుకోవాలి. ఆ ఘనత ఒక్క ఎన్‌టిఆర్‌కే సొంతం.

– డా॥ బెండాళం అశోక్, ఎమ్మెల్యే, ఇచ్ఛాపురం



యుగపురుషుడు

మరువలేం

## పరవాడలో ఎన్టీఆర్‌కు బండారు ఘన నివాళి

టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని పరవాడలో టీడీపీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సంత బయలు వద్దనున్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మాజీ జెడ్పీటీసీ పైల జగన్నాధరావు పాల్గొన్నారు.

స్మృతిలో

## ఎన్‌టిఆర్‌కు నక్కపల్లిలో ఘన నివాళి

మండల కేంద్రమైన నక్కపల్లిలో దివంగత సీఎం ఎన్‌టి రామారావు వర్ధంతి బుధవారం జరిగింది. ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి నేతలు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి వెంకటేష్, గింజాల లక్ష్మణరావు, వెలగా శ్రీను, వైబోయిన రమణ, మీసాల బాబులు, అల్లాడ రాము, ఆకేటి శాంతి, నానేపల్లి రాఘవులు, గోసల చిన తాతారావు, అల్లాడ తాతారావు, సన్యాసి రావు, కోసూరి శ్రీనివాసరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

మహానేత

## ఎన్టీఆర్‌కు ప్రజల హృదయాల్లో చిరస్థానం

ప్రజల హృదయాలను నందమూరి తారక రామారావు దోచుకున్నారని టిడిపి మాజీ మంత్రి పడాల అరుణ అన్నారు. బుధవారం టిడిపి వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి పురస్కరించుకుని తన స్వగృహంలో ఎన్టీఆర్ విగ్రహానికి అరుణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాడు తన పాలనతో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో నడిపారని చెప్పారు.



# ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

– బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

– శ్రీకాకుళం జిల్లా టిడిపి అధ్యక్షుడు రవికుమార్

టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు , మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా టిడిపి శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఆముదాలవలస పారిశ్రామికవాడ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షులు కూన రవికుమార్ మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని పెంచిన ఘనత ఎన్టీఆర్కి దక్కిందన్నారు. నటుడిగా రాజకీయ నాయకుడిగా సంచలనం సృష్టించిన నేతగా ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారని ఆయన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడ్డారని ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్కి దక్కుతుందన్నారు ఈ కార్యక్రమం లోఆనెపు. రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతా విద్యాసాగర్ జిల్లా మహిళా టిడిపి అధ్యక్షురాలు తమ్మినేని సుజాత సిహెచ్ రామ్మోహన్రావు రాము ఏ రాంబాబు సూర్యం అమర్నాథ్ లతోపాటు నియోజకవర్గం నలుమూలల నుండి టిడిపి శ్రేణులు హాజరయ్యారు.

# తెలుగు జాతి గొప్ప మహనీయుడిని కోల్పోయింది

కె కోటపాడు మండల కేంద్రం, కె కోటపాడు మూడు రోడ్ల కూడలిలో స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని బుధవారం టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు రొంగలి మహేష్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు తొడగల కృష్ణ, పార్టీ ముఖ్య నాయికులు, పివిజీ కుమారు, పైలా ప్రసాదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ తెలుగుజాతి గొప్ప నేతను కోల్పోయిందని, ఈ మహనీయుని స్మరిస్తూ ఆయనకు ఘనమైన నివాళులు అర్పించారు.

ఇదే నిజం

## ఆత్మగౌరవం కోసం పుట్టిన టిడిపి

తెలుగుజాతి ఆత్మ గౌరవము కోసం పుట్టిన పార్టీ టీడిపి అని, సంక్షేమం పథకాలు ప్రవేశపెట్టిన మొట్టమొదటి పార్టీ కూడా టిడిపినేనని పివిజే కుమార్ అన్నారు. వచ్చేఎన్నికల్లో మాడుగుల కోటపై టిడిపి జెండా ఎగిరేందుకు ప్రతి కార్యకర్త కష్టపడాలని సూచించారు.



LISTEN

శ్రీకాకుళం జిల్లాలో స్వర్గీయ ఎన్‌టి రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పిస్తున్న శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు తదితరులు



## నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పార్వతీపురం పట్టణం, జిల్లాలో వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వాడవాడలా టీడీపీ శ్రేణులు వర్ధంతి కార్యక్రమాన్ని వైభవంగా జరిపారు. పార్వతీపురం పట్టణ నందమూరి సేవా సంఘం అధ్యక్షులు యడ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు మజ్జి కృష్ణారావు, 8వ వార్డు కౌన్సిలర్ కోరాడ నారాయణరావు ముఖ్య అతిథులుగా పాల్గొని పార్వతీపురం పాత బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఎన్టీఆర్ కీర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా అభిమాన సంఘ నాయకులు మాట్లాడుతూ తెలుగువారి వాడి, వేడి ప్రపంచానికి చాటిన మహనీయుడని, చరిత్ర పురుషుడని అన్నారు. వైస్ ప్రెసిడెంట్ తోట నాగరాజు, కార్యదర్శులు బూర్లి వెంకటేశ్, ముక్కువ కిషోర్, రౌతు చిన్నారావు, వంగపండు వంశీ, వై. శ్రీను, పాకల సన్యాసిరావు అల్లూరి జగన్నాధరాజు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



> తెలుగుదేశం పార్టీ నేతల ఆస్తులను అధికార పార్టీ నేతలు ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఇలాగే ఉంది. ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.
>
> -ఎస్‌వీఎస్ఎన్ వర్మ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే

# అల్లవరంలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి నివాళులర్పించిన పార్టీ నేతలు

-రక్తదానం చేసిన కార్యకర్తలు
-మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల

అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమలాపురం మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆధ్వర్యంలో అమలాపురం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిలో దెందుకూరి సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.



LISTEN

రాజమండ్రిలో గన్ని కృష్ణ నివాసం వద్ద ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. అనంతరం కోటిపల్లి బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రక్తదానం శిబిరం నిర్వహించారు.

## బలహీనవర్గాల కోసం పనిచేసిన మహానుభావుడు ఎన్టీఆర్

రామచంద్రపురం నియోజక వర్గం రామచంద్రపురం పట్టణంలో పాత బస్టాండ్ వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి కార్యక్రమంలో రెడ్డి సుబ్రహ్మణ్యం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగు బాషా, సినిమా, రాజకీయాలు, తదితర రంగాలకు ఎనలేని కృషి చేసిన మహానుభావుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కడియాల రాఘవన్, గరికపాటి సూర్యనారాయణ మూర్తి , కొమలిన వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

నివాళి

### వేలేరుపాడులో ఎన్టీఆర్ వర్ధంతి

వేలేరుపాడు మండలంలోని భూదేవి పేట గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి వేలేరు పాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమర వరపు అశోక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అశోక్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీని అఖండ విజయంతో గెలిపించాలని కోరారు.

ఆశయ సాధన

## సర్పవరంలో స్వర్గీయ ఎన్టీ రామారావు 27వ వర్ధంతి

కాకినాడరూరల్ నియోజకవర్గం "సర్పవరం"లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పేరాబత్తుల రాజశేఖర్, పెంకే శ్రీనివాసబాబా, వాసిరెడ్డి ఏసుదాసు తదితరులు ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లెజెండరీ రక్తదాన శిబిరాన్ని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సందర్శించారు. కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.



LISTEN

కాకినాడలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పేదలకు దుప్పట్ల పంపిణీ, అన్నదానం, రక్తదాన శిబిరం నిర్వహించారు.

సంక్షిప్తం

గుర్తు తెచ్చుకుందాం

### పేదలకు కూడు, గూడు ఇచ్చిన మహనీయుడు

స్వర్గీయ ఎన్టీ రామారావు 27వ వర్ధంతి బుధవారం కుక్కునూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బొరగం శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత జరిగిన సమావేశంలో బొరగం మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. పేద ప్రజలకు కూడు, గూడు కల్పించిన మహనీయుడని, బీసీలకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చారన్నారు.

జ్ఞాపకాలు

### తణుకు నియోజక వర్గంలో ఎన్టీఆర్ వర్ధంతి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా తణుకు నియోజకవర్గ రేలంగిలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమం ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు.రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ఆరిమిల్లి అభినందనలు తెలిపారు.

మరువలేం

### తెలుగు రాష్ట్రాల గొప్పతనాన్ని చాటిన ఎన్టీఆర్

తెలుగు రాష్ట్రాల గొప్పతనాన్ని ప్రపంచం నలుమూలలా చాటిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని పోలవరం టీడీపీ మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పోలవరం ప్రభుత్వ సామాజిక వైద్య కేంద్రంలో రోగులకు, వృద్ధాశ్రమంలో పాలు, పళ్ళు పంపిణీ చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

అన్న ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో ఎప్పుడూ చిరస్థాయిగా నిలిచిపోతారు. ఆయన పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయన్ను సజీవంగా ఉంచుతాయి.

– తంగిరాల సౌమ్య, టిడిపి నందిగామ ఇన్‌చార్జి



# తెలుగువారి గుండెల్లో నిలిచిపోయే మహనీయుడు ఎన్టీఆర్

మార్గదర్శకుడు

వెండితెరపై దేవుడు, రాజకీయ వేదికపై నాయకుడు, ఎప్పటికీ తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్ అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా పైపుల రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి బుధవారం ఘన నివాళి అర్పించారు. బొండా ఉమాతో పాటు కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేశినేని చిన్ని కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతకాలం గుర్తుండిపోయే మహోశకరం ఎన్టీఆర్ అని, పేదవాడికి సంక్షేమాన్ని పరిచయం చేసిన సంక్షేమ ప్రదాత అని కొనియాడారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న ఎన్టీఆర్ కన్న కలలు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేసి తీర్చారని, టిడిపి హయాంలో రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధిలో ముందంజలో ఉండేదని, ఈ ఒక్క ఛాన్స్ పరిపాలన వచ్చిన తరువాత ప్రజలు అష్టకష్టాలు పడి బతకడం కష్టంగా మారిందన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రజలందరూ నడుం బిగించాలని, టిడిపిని మరోసారి అధికారంలోకి తేవాలన్నారు.

సేవా నిరతి

## పేదలకు అన్నదానం

ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని పైపుల రోడ్డులో బుధవారం పేదలకు పండ్లు, ఇతర వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం అన్న క్యాంటీన్ ద్వారా వెయ్యిమంది పేదలకు అన్నదానం చేశారు.



LISTEN

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



LISTEN

ఎన్టీఆర్ ఫ్యాన్స్ - యుఎస్ఏ ఆధ్వర్యంలో ఉయ్యూరు శ్రీనివాస్ రూపొందించిన ఆరోగ్య రథాన్ని ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి అందజేశారు.

1128వ రోజు

## అమరావతే ఆంధ్రుల ఏకైక రాజధాని కావాలి

అమరావతే ఆంధ్రుల ఏకైక రాజధానిగా ఉండాలని పలువురు రాజధాని రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు బుధవారం 1128వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ రాజధానిగా మభ్యపెట్టి విశాఖలో భూములు కాజేయాలని చూస్తున్నారన్నారు. రాజకీయాల కోసం రాష్ట్ర రాజధాని అమరావతిని బలి చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించి ఇకనైనా అమరావతిని ఏకైక రాజధానిగా ప్రకటించాలని, లేదంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. న్యాయస్థానాలు ఎన్ని మొట్టికాయలు వేసినా ఈ ప్రభుత్వంలో ఇంకా మార్పు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెయ్యి రోజులుగా అమరావతి రైతులు అలుపెరగక ఉద్యమం చేస్తుంటే కనీసం పట్టించుకోని ఈ ప్రభుత్వం ప్రజల సమస్యలు ఏం తీరుస్తుందని ప్రశ్నించారు. అనంతరం అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతో పాటు తాడికొండ మంగళగిరి నియోజకవర్గాల్లో ఆందోళనలు కొనసాగాయి.

సంక్షిప్తం

నివాళి

## కృత్తివెన్నులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని కృత్తివెన్ను మండలం యండపల్లి గ్రామంలో బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. అనంతరం కృష్ణప్రసాద్‌ను స్థానిక టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు.

అంజలి

## అన్న ఎన్టీఆర్‌కు టిడిపి నాయకుల నివాళి

టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా మచిలీపట్నం బస్టాండ్ వద్ద ఉన్న కాంస్య విగ్రహానికి బుధవారం టిడిపి నాయకులు ఘన నివాళు లర్పించారు. టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య మచిలీపట్నం నాయకులు పాల్గొన్నారు.

స్ఫూర్తి

## నేటి రాజకీయ నేతలకు ఎన్టీఆర్ మార్గదర్శకుడు

మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు గ్రామంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కుర్రి, పున్నారెడ్డి పాల్గొన్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ నేటి రాజకీయ నాయకులకు ఎన్టీఆర్ మార్గదర్శకుడని, అందరూ ఆయన బాటలో నడవాలన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఎన్టీఆర్ అంటేనే ఒక సంచలనం. ఆయన వ్యక్తిత్వం, పని తీరు అందరికీ ఆదర్శం. నిజంగా ఎన్టీఆర్‌లో ఒక దేవుడు, రాముడు, అల్లా, జీసస్ కనిపిస్తారు.

- గూడూరి ఎరిక్షన్ బాబు, మాజీ ఎమ్మెల్యే

చిరస్మరణీయుడు

ఘన నివాళి

## ఏలూరి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బుధవారం పరుచూరు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో మార్టూరులో భారీ బైక్ ర్యాలీ జరిగింది. మార్టూరు టీడీపీ కార్యాలయంలో కొత్తగా ప్రతిష్టించిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే ఇసుక దర్శిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లారు.

అశ్రునివాళి

## మరపురాని మహానేత స్వర్గీయ ఎన్‌టిఆర్

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు 27 వ వర్ధంతి వేడుకలు ఆత్మకూరులోని పాత బస్టాండ్‌లో టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆయన సేవలను పలువురు కొనియాడారు. పులిమి శైలజా రెడ్డి, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సదా స్మృతిలో

## నెల్లూరులో ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి

నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని నెల్లూరులో బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు సికిందర్ రెడ్డి, నారా లోకేష్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కంచి మల్లికార్జున రెడ్డి, బసవతారకం మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గిరిబాబు, బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.



LISTEN

కందుకూరులోని పామూరురోడ్‌లో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళి అర్పిస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత ఎన్‌టి రామారావు

చిరస్మరణీయుడు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి వర్ధంతి సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం, పెదపులుగువారి పాలెంలో, కర్లపాలెం ఐలాండ్ సెంటర్ వద్ద, బాపట్ల పాత బస్ స్టాండ్ వద్ద, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉండే మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అన్నారు. తన నటన కౌశల్యంతో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని పేర్కొన్నారు. నటుడిగా తనని ఆదరించిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా కేవలం పార్టీ పెట్టిన ఎనిమిది నెలల్లో అధికారంలోకి వచ్చి ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా హక్కు కల్పించి వారికి ఆర్థిక, సామాజిక గౌరవం కల్పించి మహిళ సంక్షేమం కొరకు విశేష కృషి చేశారన్నారు. 2 రూ. లకే కిలో బియ్యం, రేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో దేవుడై నిలిచిపోయారని పేర్కొన్నారు.

పిలుపు

## చంద్రబాబును సీఎం చేయాలి

తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అందరం ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయసాధనకు కృషి చేస్తూ చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసేవరకు అవిశ్రాంతంగా కలిసికట్టుగా పని చేద్దామని నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు.



LISTEN

బాపట్ల నియోజకవర్గం, కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లో, బాపట్ల పాత బస్టాండ్ వద్ద, టీడీపీ ఆఫీస్‌లో ఎన్టీఆర్ విగ్రహాలను నియోజకవర్గ ఇన్‌చార్జి వేగేశ్న నరేంద్ర వర్మ పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్‌టిఆర్‌దే

ప్రకాశం జిల్లా గిద్దలూరులో బుధవారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ ముత్తముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు. టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనే ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అనుసరిస్తున్నాయని తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ పేరు యుగ యుగాలు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో నేటి రాజకీయ నాయకులు ముందడుగు వేయాలి. ఆయనను ఆదర్శంగా తీసుకుని పేదలకు సేవ చేయాలి.

- భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి నంద్యాల నేత



సంక్షిప్తం

నివాళి

## మదనపల్లిలో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా మదనపల్లి నియోజకవర్గం మదనపల్లి మండలం సీటీఎంలో బుధవారం నివాళి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టిడిపి నేత దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గంటా నరహరి, మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు యశస్వి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంజలి

## తెలుగుజాతి శ్వాస నందమూరి తారక రామారావు

తెలుగుజాతి శ్వాసగా మారిన ఒకే ఒక నాయకుడు నందమూరి తారకరామారావు అని కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి సతీమణి సంధ్య తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సిటీ నియోజకవర్గంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం స్థానిక అలంకార్ సెంటర్‌లో అన్నంగి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు.

నమస్సుమాంజలి

## పత్తికొండలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

టిడిపి పత్తికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు పత్తికొండ, తుగ్గలి, కృష్ణగిరి, మద్దికేరలో బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వెల్దుర్తిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. ఎన్టీఆర్ సేవాస్ఫూర్తిని కొనియాడారు.



LISTEN

అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల సర్కిల్‌లో ఉన్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి గజమాల వేసి నివాళు లర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

విమర్శ

## కడప అభివృద్ధి చెందిందని చెప్పడం సిగ్గుచేటు

కడప అభివృద్ధి చెందిందని చెప్పడానికి వైసిపి నాయకులకు సిగ్గుండాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప నగరంలోని గౌస్ నగర్‌లో కేసీ కాలువను బుధవారం ఆయన పరిశీలించారు. స్థానికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కేసీ కాలువలో మురికి తీయట్లేదని, దీంతో ఏళ్ల నుంచి దోమలతో జ్వరాలు వచ్చి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని కాలువను శుభ్రపరచాలని కోరారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

# ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు చేరువ చేసిన మహామనిషి

కడప జిల్లాలోని ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పేర్ల పార్థసారథిరెడ్డి, షబ్బీర్ ఘన నివాళి

నట ప్రస్థానం మొదలు.. టిడిపిని స్థాపించడం వరకు అన్నింట్లో విజయం సాధించి, ముఖ్యమంత్రిగా, మాజీ ముఖ్యమంత్రిగా, నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడిగా ఎన్నో ఉన్నతమైన బాధ్యతలు నిర్వహించి బడుగు బలహీన వర్గాల పేదల మహిళలకు ఎన్నో సంక్షేమాలను అందజేసిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని పలువురు వక్తలు కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు బుధవారం కడప జిల్లాలోని వేంపల్లిలోని విశ్వనాథ్‌రెడ్డి మిషన్‌లో ఉన్న ఎస్ఎండీ షబ్బీర్ ఆఫీసులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండీ షబ్బీర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. పేదల గుండెల్లో ఆయన స్థానం ఎప్పుడూ చెరిగిపోదని పేర్కొన్నారు. నేటి రాజకీయ నాయకులు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని, విలువలతో కూడిన రాజకీయాలను చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి కోసం కష్టపడి పనిచేసి పులివెందుల అభ్యర్థి బీటెక్ రవిని, కడప పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

వర్ధంతి

## ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళి

విశ్వనాథ్‌రెడ్డి మిషన్‌లో ఉన్న ఎస్ఎండీ షబ్బీర్ ఆఫీసులోని ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.



LISTEN

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చిత్తూరు జిల్లా పుంగనూరులో నివాళులర్పిస్తున్న టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జి చల్లా బాబురెడ్డి తదితరులు

చైతన్యరథం
https://www.telugudesam.org/



"తెలుగుజాతి కీర్తి కిరీటం. టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు. మీ స్ఫూర్తే మాకు దిక్సూచి. మీ ఆశయసాధన కోసం కృషి చేస్తాం.

- నారా లోకేశ్, టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి




LISTEN

టిడిపి అధినేత చంద్రబాబుతో బుధవారం సీపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ భేటి అయ్యారు. జీవో నెంబర్ 1పై ఇతర రాజకీయా పార్టీలను కలుపుకొని పోరాటం చేయాలని నిర్ణయించారు.

నివాళులు

## పేదల సంక్షేమానికి ఎన్టీఆర్ కృషి

సంక్షేమ పథకాలకు నాంది పలికింది ఎన్టీఆర్ అని టిడిపి నాయకులు తెలిపారు. ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. టిడిపి నాయకులు బాలరాజు, చిన్నయ్య, నాగేంద్ర మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంస్కరణలకు నాంది పలికింది ఎన్టీఆర్ అని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాలన్నిటినీ నాడు ఎన్టీఆర్ కొనసాగించారని శివ, నవీన్ తెలిపారు.



ముద్దుబిడ్డ

## యుగపురుషుడు ఎన్టీఆర్: గోరంట్ల

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగు జాతి ముద్దుబిడ్డ అన్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రాహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ తాను పోషించిన పాత్రల ద్వారా ఎందరికో స్ఫూర్తి నిచ్చిందన్నారు. రాజకీయాల్లో తాను ప్రవేశపెట్టిన సంచలన, సంక్షేమ పథకాల ద్వారా మరెందరికో మార్గదర్శకంగా నిలిచిందని, బడుగు, బలహీన వర్గాల పాలిట వరమైందన్నారు.

పసుపుమయం

## యువగళం విజయవంతం కావాలని బైక్ ర్యాలీ

నరసరావుపేట పసుపుమయంగా మారింది. పోటెత్తిన యువతతో రోడ్లన్నీ నిండిపోయాయి. జై తెలుగుదేశం, జై చదలవాడ నినాదాలతో పట్టణం హోరెత్తుతోంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టబోతున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-ఛార్జ్ డాః చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో బుధవారం భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. టిడిపి కార్యాలయం నుంచి ఆరంభమైన బైక్ ర్యాలీకి నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాది మంది పసుపు సైన్యం తరలివచ్చారు. యువగళం పాదయాత్రకు మద్దతుగా నిర్వహిస్తోన్న ర్యాలీకి పెద్ద ఎత్తున యువత స్వచ్ఛందంగా తరలిరావడంతో టిడిపిలో నవ్యోత్సాహం పొంగుతోంది.

నివాళి..

# రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్‌కు ఘననివాళులు

అన్నదానం, రక్తదానం ఏర్పాట్లు

జైతెలుగుదేశం, జైచంద్రబాబు నినాదలతో హోరెత్తిన తెలుగురాష్ట్రాలు

తెలుగు వారి ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగురాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించారు టిడిపి శ్రేణులు. అనేక చోట్ల రక్తదానం, అన్నదానం వంటి పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. టిడిపి నాయకులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. పొన్నూరు పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ, గ్రామ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. తెలుగుజాతి కీర్తిని దశదిశల వ్యాపింప చేసిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని టిడిపి చెరుకుపల్లి పట్టణ అధ్యక్షులు నాగల పున్నారావు అన్నారు. టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా చెరుకుపల్లిలో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దివి రాంబాబు, మల్లాది రామకృష్ణ, పేరం శంకర్ తదితరులు పాల్గొన్నారు. తాడికొండ మండలంలో, టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లెజెండ్రీ బ్లడ్ డొనేషన్ జిల్లా టిడిపి అధ్యక్షులు, తాడికొండ మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. తొలత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన వాళ్లు అర్పించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంస సర్టిఫికెట్లు అందజేశారు. నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా రాజంపేట తెదేపా అభ్యర్థి గంటా నరహరి, మదనపల్లె ఇన్చార్జ్ దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# పేదల సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్ : వైవిబి

ఎన్టీఆర్ 27వ వర్థంతిని మాజీ ఎమ్మెల్సీ బాబూ రాజేంద్రప్రసాద్ కార్యాలయంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9నెలల్లోనే అధికారంలోకి వచ్చి, రికార్డు సృష్టించారని అన్నారు. పేదల సంక్షేమానికి అనేక పథకాలు రూపొందించారని కొనియాడారు. కిలో రూ.2లకే బియ్యం అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.



LISTEN

మాజీ ఎమ్మెల్సీ బాబూ రాజేంద్రప్రసాద్ కార్యాలయంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1855



గణపతి దీక్షితర్ సుబ్రహ్మణ్య అయ్యర్ జయంతి.
ప్రముఖ పాత్రికేయుడు, సంఘసంస్కర్త.
ది హిందూ ఆంగ్ల దిన పత్రిక వ్యవస్థాపకుడు.

40 వసంతాల తెలుగుదేశం

చైతన్యరథం

గురువారం, 19 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు




## వెల వెలబోతున్న విద్యుత్ సంస్థలు

రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల పనితీరు నానాటికి తీసి కట్టుగా తయారైంది. ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న హామీని జగన్ నిలుపుకోక పోవడం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. విద్యుత్ సంస్థలలో సీనియర్లు పదవీ విరమణ చేస్తున్న ఖాళీలను భర్తీ చేయక పోవడంతో ఉన్న సిబ్బంది అదనపు భారంతో అలా, అలా నెట్టుకొస్తున్నారు. 2019 తర్వాత విద్యుత్ సంస్థలు నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. కొత్త ఉద్యోగుల సంగతి ఏమోగానీ ఉన్న ఉద్యోగులకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. విద్యుత్ శాఖలో దాదాపు 1220 అసిస్టెంట్ ఇంజనీర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏపీ ట్రాన్స్ కొలో 450, ఏపీ జెన్ కోలో 400, ఈసీడీసీఎల్ లో 130, ఎస్పిడిసిఎల్ లో 150, పీపీడి సి ఎల్ లో 90 ఖాళీలు ఉన్నాయి. సీనియర్లు విఆర్ఎస్ తీసుకున్నందున ఖాళీల సంఖ్య మరింతగా ఎక్కువగా ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ విధంగా వేల సంఖ్యలో జూనియర్‌ని అదే విధంగా వేల సంఖ్యలో జూనియర్ ఇంజనీర్ ఉద్యోగాలు ఖాళీగా ఉండటంతో విద్యుత్ సంస్థలు వెలవెలబోతున్నాయి. అయితే కొత్తగా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం,ఇంధన సంస్థలు గాని ఆలోచించక పోవడంతో ఉద్యోగాలు లేక ఖాళీగా ఖాళీగా ఉన్న వేలాది మంది యువత నిరాశ,నిస్పృహలో జారుకుంటున్నారు. ఇలా ఉన్నప్పటికీ సలహాదారుల నియామకంలో జగన్ ఏమాత్రం తగ్గకుండా నియమిస్తూ లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు. ఖాళీల భర్తీ ఆలోచన చేయకుండా నిరుద్యోగులను గాలికి వదిలేశారు.

## అటు సంబరాలు ఇటు జూదాలు

సంక్రాంతి వేళ అంతా మామూలే. అటు సంక్రాంతి సంబరాలు జరుగుతుంటే ఇటు కోడిపందాలు పేరిట వినోద జూదాలు యధావిధిగా కొనసాగాయి. కొన్నిచోట్ల క్యాసినో లు ఏర్పాటయితే మరికొన్నిచోట్ల యదేచ్ఛగా జూద శిబిరాలు కొనసాగాయి. పోలీసుల వార్నింగ్ లు, నిఘా నామమాత్రమే. ప్రజా ప్రతినిధులు దగ్గరుండి కోడి పందాల పేరిట జూదం నిర్వహిస్తుంటే పోలీసుల్లో అటువైపు చూసే ధైర్యం ఎవరికి ఉంటుంది. అన్ని చోట్ల అలాగని చెప్పలేము గాని కొన్ని చోట్ల పోలీసులు దీనిని నిలువరించగలిగారు. పందేలు నిర్వహించాలనుకున్న వాళ్లకు మఫ్టిలో పోలీసులు అల్లుకోవడం సాహసంగా చెప్పాలి. ఇది అక్కడక్కడ మాత్రమే. రాష్ట్రమంతటా జూద క్రీడ నిరాటకంగా సాగిందనడంలో సందేహం లేదు.

## అగ్రరాజ్యంలో తెలుగు ఆధిపత్యం: చంద్రబాబు విజన్ ఫలితమే




శ్రీనివాస్ ప్రసాద్

ఇటీవలి కాలంలో పలు దేశాలలో భారతీయులు రాజకీయ, పారిశ్రామిక, సామాజిక రంగాలలో కీలక పదవులని చేజిక్కించుకుని అత్యున్నత స్థానాలకు చేరుకొంటున్నారు. తాజాగా బ్రిటన్ ప్రధానిగా భారత సంతతికి చెందిన రిషి సునాక్ ఎన్నికయ్యారు. మరోవంక, అమెరికాలో స్థిరపడుతున్న భారతీయుల్లో ఎక్కువగా తెలుగు వారు ఉండటం గమనార్హం. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సృష్టించిన ఐ టీ విప్లవం కారణంగా తెలుగు మూలాలు విశ్వం నలుమూలలా విస్తరించాయి. వివిధ దేశాలలో స్థానికుల తలసరి ఆదాయం కంటే తెలుగువారి ఆదాయం కొన్ని రెట్లు అధికంగా వున్నట్టు తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అమెరికాలో ఆసియన్ దేశాల ఆధిపత్యాన్ని సైతం తెలుగు భాష వెనక్కి నెట్టి అగ్రస్థానంలో నిలిచిందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. ఒక అంచనా ప్రకారం తెలుగు 150 శాతం, అరబిక్ 61 శాతం, ఉర్దూ 45 శాతం, చైనీస్ 35 శాతం, గుజరాతి 31 శాతం మేర అభివృద్ధి చెందాయి. తెలుగు మాట్లాడే జాబితాలో మిస్ యూఎస్ నీనా దావులూరి, మైక్రో సాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల సైతం ఉన్నారు. అమెరికాలో ఆసియన్ దేశాల ఆధిపత్యం ఎక్కువగా ఉండేది. అయితే ఇప్పుడు మాత్రం తెలుగు భాష ఆ స్థానాన్ని కైవసం చేసుకోవడం చూస్తుంటే మన భాష అక్కడి వారికి ఎంతలా పెనవేసుకు పోతుందో వెల్లడవుతుంది. అమెరికాలో ఐటీ ఉద్యోగాల్లో తెలుగువారే ఎక్కువగా ఉన్నారు. నైపుణ్యం ప్రాతిపదికగా అమెరికన్ కంపెనీలు తెలుగు ఐటీ విద్యార్థులకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. యుఎస్ సెన్సస్ బ్యూరో 2012-2016 అమెరికన్ కమ్యూనిటీ సర్వే ప్రకారం, ఐదు సంవత్సరాల ముందు కంటే ఎక్కువగా 3,21,695 మంది ఇంట్లో తెలుగు, 2,38,699 మంది తమిళం మాట్లాడతారు. తెలుగు మాట్లాడే కుటుంబాలు ఎక్కువగా ఇల్లినాయిస్, న్యూయార్క్, వాషింగ్టన్, ఒరెగాన్, కాలిఫోర్నియా, పెన్సిల్వేనియా వంటి రాష్ట్రాల్లో నివసిస్తున్నాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఆన్‌లైన్ వీడియో ప్రకారం 2010 నుండి 2017 మధ్య తెలుగు మాట్లాడే అమెరికా నివాసితుల సంఖ్య 86 శాతం పెరిగింది. 2017లో, అమెరికాలో 4.15 లక్షల మంది తెలుగు మాట్లాడేవారు. అమెరికాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న టాప్ 10 భాషల్లో, ఏడు దక్షిణాసియాకు చెందినవి. తెలుగు రాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో ఇంజనీర్లను అమెరికాకు వెళు తున్నారు. ఎక్కువ మంది భారతీయ వలసదారులకు అమెరికా నిలయంగా మారిన నేపథ్యంలో, దేశంలోని అనేక భాషల్లో ఎక్కువగా ఆదరణ పొందుతున్న భాష తెలుగు మాత్రమే.అమెరికాలోని తెలుగు వారంతా మన సంస్కృతికి సాంప్రదాలయాలకే పెద్దపీట వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికాలోని కొన్ని రాష్ట్రాలన్నీ ఏకంగా మన స్థానికతకు తగ్గట్టుగా మారిపోతున్నాయి. అమెరికన్లు సైతం మన తెలుగు నేర్చుకునేందుకు ఆసక్తి చూపటం గర్వకారణం.

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/

జగన్ అరాచకంగా, నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తమయ్యాయి. ఆయన పాలనకు అంతిమ ఘడియలు సమీపించాయి.

- జ్యోతుల నెహ్రు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



## ఏమన్నారంటే



### రాష్ట్రాన్ని చీడలా పీడిస్తున్న సైకోపాలన : అచ్చెన్నాయుడు

రాష్ట్రాన్ని చీడ పీడలా పట్టి పీడిస్తున్న జగన్ సైకో పాలనను బంగాళాఖాతంలో కలిపితేనే నిజమైన నివాళి అర్పించి నట్టవుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు నిచ్చారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, యావత్ రాష్ట్ర ప్రజలు ప్రతినపూనాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమాన్ని తీసుకు వచ్చింది ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీయే. సంక్షేమం గురించి సీఎం జగన్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. 40 ఏళ్ల క్రితం తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ స్థాయిలో నిలబెట్టిన మహోన్నతనేత ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళని నమ్మి అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించింది ఎన్టీఆరే అని అన్నారు.



### తెలుగుజాతి గౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్టీఆర్‌దే: షరీఫ్

కుళ్ళిపోయిన రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని ఎన్టీఆర్ తపించే వారని శాసనమండలి మాజీ చైర్మన్ అహమ్మద్ షరీఫ్ కొనియాడారు. పేదల జీవితాలను బాగు చేసేందుకు, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇందిరాగాంధీని ఢీ కొట్టారని ఆయన అన్నారు. పార్టీ పెట్టిన 9నెలలకే అధికారంలోకి వచ్చి క్రాంగెస్ పార్టీని తుడిచి పెట్టారని ఆయన అన్నారు. ప్రపంచంలో ఆంధ్రులను తిరుగులేని శక్తిగా మార్చడంలో ఎన్టీఆర్ నాటిన బీజాన్ని చంద్రబాబు మహావృక్షంగా మార్చారని ప్రశంసించారు. టీడీపీ లౌకికపార్టీ తెలుగుజాతి ఉన్నంతవరకు ఈ పార్టీ ఉంటుందని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక కక్షపూరితంగా చాలా పథకాలు రద్దు చేశారన్నారు.



### సంక్షేమ పథకాలకు నాంది పలికింది ఎన్టీఆర్: నిమ్మల

1982కు ముందు రాజకీయ నాయకులంటే ఫ్యాక్షనిస్టులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులనే నానుడి ఉండేదని శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు అన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేద, బడుగు, బలహీన వర్గాల వారు విశేషంగా రాణిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను తెచ్చింది ఎన్టీఆర్ అయితే దాన్ని నిలబెట్టి అభివృద్ధి చేసింది చంద్రబాబేనని అన్నారు. మహిళాసాధికారత కోసం డ్వాక్రా సంఘాలను చంద్రబాబు స్థాపించారని ఆయన అన్నారు. ఏపీలో టీడీపీ అధికారంలోకి వచ్చాకే సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కడం ప్రారంభమైందని ఆయన వివరించారు.



### బడుగు వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ : ఎస్ఎం రాజు

గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా కొనసాగిన నిరంకుశపాలనను మించి జగన్ తన సైకో పాలనను కొనసాగిస్తున్నాడని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎం రాజా ఆరోపించారు. కాంగ్రెస్‌పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాల వారి జీవితాలు చీకట్లో మగ్గి పోయాయని, అటువంటి సందర్భంలో కాంగ్రెస్ చీకటి పాలనను కూకటివేళ్ళతో సహా కూల్చి పేదవాళ్ల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. పేదల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారని ఆయన చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజకీయాల్లో ప్రవేశం కల్పించి సముచిత స్థానాన్ని ఇచ్చింది ఎన్టీఆర్ గుర్తుచేశారు. జగన్ సైకోపాలనకు స్వస్తి పలకాలని ఆయన కోరారు.



LISTEN

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్స్ అందజేస్తున్న పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు



LISTEN

వాషింగ్టన్ డిసిలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఎన్నారై టీడీపీ విభాగం అధ్యక్షుడు సుధీర్ కొమ్మి, మన్నవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కొండలు పిండి చేస్తూ

## రూ. కోట్లు గడిస్తూ




నాయునిచెరువులోనూ ఇదే తంతు. తుమ్మిందకు పక్కనే ఉన్న నాయునిచెరువులోని ఓ కొండపై కార్పొరేషన్ డైరెక్టర్ కన్ను పడింది. నెల రోజుల కిందట నుంచి ఈ కొండనూ కొల్లగొట్టడం ప్రారంభించారు. తమ ప్రాంతానికి వచ్చి ప్రకృతి సంపదను ధ్వంసం చేసి భారీగా డబ్బులు ఆర్జిస్తుండటంపై స్థానిక అధికార పార్టీ నేతలు మండిపడుతూ నియోజకవర్గంలోని కీలక ప్రజాప్రతినిధికి ఫిర్యాదు చేశారు. ఎక్కడి నుంచో వచ్చి మా వద్ద పెత్తనం చేయడమేంటని ప్రశ్నించగా సదరు ప్రజాప్రతినిధి సమాధానం చెప్పకుండా మిన్నకుండిపోయారు. తమకూ ఎంతో కొంత వాటా ఇవ్వాల్సిందేనని.. లేదంటే పనులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేయగా సదరు డైరెక్టర్ లెక్క చేయలేదు. ఇదే విషయమై స్థానికులు సైతం అభ్యంతరం వ్యక్తం చేసినా చెవికెక్కించుకోలేదు. కీలక ప్రజాప్రతినిధి అండతోనే బహిరంగంగా క్వారీలు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గనులు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడటంలేదని చెబుతున్నారు. తుమ్మిందలోని గ్రానైట్ క్వారీని కూడా తనకే అప్పగించాలని సదరు డైరెక్టర్ తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నా, తన బంధువుకే ఇవ్వాలనే అభిప్రాయంతో ప్రజాప్రతినిధి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రెండు క్వారీలను తనిఖీ చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విన్నవిస్తున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

ఇన్‌స్టాగ్రామ్ 'నోట్స్' పేరుతో సరికొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఈ ఫీచర్‌తో చెప్పదలుచుకున్న విషయాన్ని నోట్స్‌రూపంలో పోస్ట్ చేయొచ్చు. కేవలం 60 అక్షరాల లిమిట్‌లో విషయాన్ని చెప్పాలి.

# వాట్సాప్‌లో 65536 నంబర్ ప్రత్యేకత ఏంటో తెలుసా?

స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతిఒక్కరు కచ్చితంగా వాడే అప్లికేషన్ వాట్సాప్. ఇవాల్టి రోజున వాట్సాప్ అన్నది లేకుంటే.. అన్న మాటను సైతం జీర్ణించుకోలేని పరిస్థితి. ప్రపంచ గమనాన్ని పూర్తిగా మార్చేసిన అతికొద్ది అప్లికేషన్లలో వాట్సాప్ ఒకటిగా చెప్పాలి. మనిషి జీవితంలో విపరీతమైన వేగాన్ని వాట్సాప్ తీసుకొచ్చిందనే చెప్పాలి.



ఒకవిధంగా చెప్పాలంటే సమాచార విప్లవానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది వాట్సాప్. క్షణాల్లో సమాచారం ఏ రూపంలో ఉన్నా.. ప్రపంచంలోని ఏ మూలకైనా ఇట్టే బట్వాడా చేసే సత్తా వాట్సాప్ సొంతమని చెప్పాలి. అలాంటి వాట్సాప్ లో ఉండే సౌకర్యాలు ఫీచర్లు చాలామందికి తెలీదు. ఎక్కడిదాకానో ఎందుకు వాట్సాప్‌కు సంబందించినంత వరకు 65536 నెంబరుకు ప్రత్యేకత ఒకటి ఉంది. వాట్సాప్ లో పంపే ఫోటోలు, వీడియోలు, ఆడియో డాక్యుమెంట్ తో పాటు టెక్స్ కు పరిమితి ఉంది. ఏదైనా షేర్ చేయొచ్చుకానీ ఒక పరిమితి దాటిన తర్వాత వాటిని పంపటం సాధ్యం కాదు. టెక్స్ విషయానికే వస్తే వాట్సాప్ లో 65536 అక్షరాలకు మించి పంపటం సాధ్యం కాదు. ఒకవేళ దానికి మించిన అక్షరాల్ని పంపే ప్రయత్నం చేస్తే వాట్సాప్ స్క్రీన్ మీద మొదటి 65536 అక్షరాల్ని మాత్రమే పంపటం సాధ్యమవుతుందన్న పాప్ అప్ కనిపిస్తుంది. వాట్సాప్ లో టెక్స్ కు ఎలాంటిపరిమితి ఉందో ఫోటోలకు.. వీడియోలకు అలాంటి పరిమితులే ఉన్నాయన్న విషయం తెలిసిందే. వీడియోలను ఒకేసారి 30కు మించి పంపలేం. అది కూడా ఒక్కో ఫైలు 16 ఎంబీకి మించి ఉండకూడదు. అదే సమయంలో వాట్సాప్ లోని కెమెరా ఆప్షన్ ద్వారా రికార్డు చేసిన వీడియో సైతం 16 ఎంబీకి మించి ఉండకూడదు. డాక్యుమెంట్ విషయానికి వస్తే 100 ఎంజీ సైజు ఉన్న వాటిని మాత్రమే పంపే వీలుకు బదులుగా 2 జీబీ సైజ్ ఉన్న డాక్యుమెంట్ ను సైతం పంపే సౌకర్యాన్ని అందిస్తున్నారు. అందుకే వాట్సాప్ అంటే అందరు అంతలా ఫిదా కావటానికి కారణం ఇదే మరి.

## న్యూ అప్‌డేట్



## కుటుంబ పెద్ద అనుమతితో ఆధార్ చిరునామా మార్పు

కుటుంబ పెద్ద అనుమతితో ఆన్‌లైన్‌లో వ్యక్తిగత చిరునామాలను మార్చుకునే సదుపాయాన్ని యూఐడీఏఐ కల్పించింది. ఇందుకోసం ఆన్‌లైన్‌లో ముందుగా కుటుంబ పెద్దను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ముందుగా మై ఆధార్ వెబ్‌సైట్‌కు https://myaad-haar.uidai.gov.in వెళ్లాలి. అప్‌డేట్ అడ్రస్ ట్యాబ్‌లో కుటుంబ పెద్ద ఆధార్ నంబరు, పెద్దతో తమకు గల సంబంధాన్ని రుజువు చేసే పత్రాన్ని అప్‌లోడ్ చేయాలి. రూ.50 రుసుము చెల్లించి, కుటుంబ పెద్దకు చిరునామా మార్పు సేవ వినతి కోసం నంబరును పంపించొచ్చు. అది ఎస్ఎంఎస్ రూపంలో కుటుంబ పెద్ద ఫోన్‌కు చేరుతుంది. అలర్ట్ అందిన 30 రోజుల్లోపు కుటుంబ పెద్ద మై ఆధార్ వెబ్‌సైట్‌లో సైన్ ఇన్ అయ్యి ఆ రిక్వెస్ట్‌కు అనుమతి ఇవ్వచ్చు. తర్వాత అడ్రస్ మారుతుంది.

## గాడ్జెట్స్



**Realme GT 2 Pro..** ఈ ఫోన్‌లో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. దీని కెమెరా ప్రధాన లెన్స్ 50 మెగాపిక్సెల్స్. హ్యాండ్‌సెట్ 50 మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్, 2 మెగాపిక్సెల్ మైక్రోస్కోప్ లెన్స్‌తో వస్తుంది. ఈ ఫోన్ సెల్ఫీ కోసం 32-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరాను కలిగి ఉంది.




**Samsung Galaxy S22 Plus..** 5G 8GB RAM, 128GB స్టోరేజ్‌తో అన్ని కలర్ వేరియంట్‌లలో ఉంది. 50-మెగాపిక్సెల్ ప్రధాన కెమెరా, 12-మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్, 3X ఆప్టికల్ జూమ్‌తో కూడిన 10-మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ కూడా ఉన్నాయి. సెల్ఫీ కోసం 10 మెగాపిక్సెల్ కెమెరా ఉంది.



**ఐఫోన్ 13..** 12 మెగా పిక్సెల్స్, అల్ట్రా వైడ్ కెమెరాను అందిస్తోంది. ఈ ఐఫోన్‌లో, వినియోగదారులకు ఫోటోగ్రాఫిక్ స్టైల్, స్మార్ట్ హెచ్‌డిఆర్ 4, నైట్ మోడ్, 4కె డాల్బీ విజన్ హెచ్‌డిఆర్ రికార్డింగ్ వంటి గొప్ప ఫీచర్లు అందించబడ్డాయి. సెల్ఫీ కోసం 12-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంది.

**Google Pixel 7..** ఈ ఫోన్ కెమెరా ఫీచర్స్ అదుర్స్ అని చెప్పాలి. ఫోన్ కెమెరా, మంచి పెర్ఫార్మెన్స్ ప్రాసెసర్, అద్భుతమైన ఆండ్రాయిడ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్ కెమెరా ఐఫోన్ కెమెరాకు చాలా పోటీని ఇస్తోంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. దీనిలో 50-మెగాపిక్సెల్ ప్రైమరీ వైడ్-యాంగిల్ లెన్స్, 48-మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్, 2-మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్-యాంగిల్ కెమెరా ఉంది.





**Oppo ఫైండ్ X5 ప్రో..** ఈ స్మార్ట్‌ఫోన్‌లో అత్యుత్తమ కెమెరా సెటప్ ఇవ్వడం జరిగింది. ఇది అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ అద్భుతంగా పని చేస్తుంది. మంచి క్లారిటీతో ఫోటో వస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 50 మెగాపిక్సెల్ ప్రైమరీ వైడ్ కెమెరా, 50 మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, 13 మెగాపిక్సెల్ టెలిఫోటో కెమెరా ఉన్నాయి.



తాను తమిళనాడుకు వ్యతిరేకిని కాదు. తమిళనాడు పేరు మార్చాలని అన్నట్టు వస్తున్న వార్తలు అవాస్తవం. కొందరు తన మాటలను వక్రీకరించారు.

-ఆర్ఎన్ రవి, తమిళనాడు గవర్నర్



# లంకకు భారత్ ఆర్థిక చేయూత ఐఎంఎఫ్‌కు గ్యారంటీ ఇచ్చిన ఇండియా

శ్రీలంకకు మద్దతుగా ఐఎంఎఫ్‌కు భారత్ ఫైనాన్సింగ్ హామీలను పంపేందుకు అంగీకరించింది. భారతదేశం అంతర్జాతీయ ద్రవ్య నిధికి (ఐఎంఎఫ్) ఫైనాన్సింగ్ హామీలను పంపింది. సంక్షోభంలో ఉన్న ద్వీప దేశ రుణ పునర్నిర్మాణ కార్యక్రమానికి అధికారికంగా మద్దతు ఇచ్చిన శ్రీలంక రుణదాతలలో మొదటిది. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ జనవరి 19, 20 తేదీల్లో కొలంబో పర్యటనకు ముందు ఈ పరిణామం జరిగింది. ౖరాజపక్స ప్రభుత్వం కాలంలో శ్రీలంక అనూహ్య ఆర్థిక సంక్షోభంతో పోరాడుతోంది. కొలంబోతో ఆర్థిక ప్యాకేజీని చర్చించే వరకు మునుపటి క్రెడిట్ లైన్లలో కొన్నింటిని పొడిగించడంలో భారతదేశ సహాయాన్ని కోరింది. అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా వంటి కొన్ని ద్వైపాక్షిక, బహుపాక్షిక భాగస్వాములను సంప్రదించగలరా అని శ్రీలంక భారతదేశాన్ని కోరింది. కొలంబో కోసం ఆర్థిక సహాయం విషయమై "గ్యారంటర్" ప్లే చేయగలదని తెలిసింది. అంతర్జాతీయ ద్రవ్యనిధితో ఆర్థిక ప్యాకేజీని చర్చించేంత వరకు "బ్రిడ్జ్ ఫైనాన్సింగ్" ద్వారా మునుపటి క్రెడిట్ లైన్లలో కొన్నింటిని పొడిగించడంలో న్యూఢిల్లీ సహాయాన్ని కోరింది. భారతదేశం 120,000 టన్నుల డీజిల్, 35,000 టన్నుల పెట్రోలును అందించిన తర్వాత శ్రీలంక ఏప్రిల్ చివరి నాటికి 500 మిలియన్ డాలర్ల క్రెడిట్ లైన్‌కు చేరుకుంటుంది. ఏదేమైనప్పటికీ, ద్వీప దేశానికి రుణాల కోసం "గ్యారంటర్"గా భారతదేశం వ్యవహరిస్తే అంతర్జాతీయ సమాజం ఆర్థిక సహాయం అందించడానికి మరింత సుముఖంగా ఉంటుంది.

ఆరోపణ

## అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యే గోయల్ కలకలం

అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే మహేందర్ గోయల్ బుధవారం అసెంబ్లీలో కలకలం సృష్టించారు. సిటీ గవర్నమెంట్ ఆసుపత్రికి చెందిన ప్రైవేటు కాంట్రాక్టరు ఒకరు తనకు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారని నోట్ల కట్టలు తీసి సభలో చూపించారు. అంబేడ్కర్ ఆసుపత్రిలో తాత్కాలిక స్టాఫ్ నియామకాల్లో అవకతవకలు చోటుచేసుకున్నట్లు ఫిర్యాదు చేశారు.



విచారణ

## పంజాబ్ డ్రగ్ సిండికేట్‌పై విస్తృత దర్యాప్తు

అంతర్జాతీయ మాదకద్రవ్యాల సిండికేట్‌కు చెందిన 16 మంది ఆరోపణలపై సూత్రధారులు పాకిస్థాన్‌తో సంబంధం ఉందనే అనుమానంతో విస్తృత స్థాయి విచారణ నిర్వహించాలని ఎన్ఐఏ నిర్ణయించింది. స్థానిక స్మగ్లర్లు, గ్యాంగ్‌స్టర్లు, వైట్ కాలర్ నేరస్తుల మధ్య సంబంధాన్ని వెలికితీసేందుకు నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోకు సహాయపడింది.



అప్రమత్తం

## గురుదాస్‌పూర్ వద్ద ఆయుధాలు స్వాధీనం

సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లాలో పాకిస్థాన్ డ్రోన్ ద్వారా జారవిడిచిన ఆయుధాలలో నాలుగు చైనా తయారీ పిస్టల్‌లను స్వాధీనం చేసుకుంది. మంగళ, బుధవారం మధ్య రాత్రి గురుదాస్‌పూర్‌లోని ఉంచాతకలా గ్రామం నుంచి చైనా తయారు చేసిన పిస్టల్స్, మ్యాగజైన్లు, 47 లైవ్ రౌండ్‌లతో కూడిన సరుకును స్వాధీనం చేసుకున్నారు.

విచారణ తప్పదు

## బీజేపీ, కాంగ్రెస్‌పై వ్యాఖ్యల కేసులో కేజ్రీవాల్‌కు ఎదురుదెబ్బ



2014లో బీజేపీ, కాంగ్రెస్‌పై చేసిన వ్యాఖ్యల కేసులో కేజ్రీవాల్‌కు అలహాబాద్ హైకోర్టు నుంచి ఎలాంటి ఉపశమనం లభించలేదు. 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అమేథీ జిల్లాలో బీజేపీ, కాంగ్రెస్‌లపై బహిరంగంగా కించపరిచే వ్యాఖ్యలు చేసిన ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై క్రిమినల్ ప్రొసీడింగ్‌లను రద్దు చేసేందుకు అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ నిరాకరించింది. సంబంధిత దిగువ కోర్టుల ఆదేశాలపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన జస్టిస్ రాజేష్ సింగ్ చౌహాన్‌తో కూడిన ధర్మాసనం,ఈ విషయంలో, దరఖాస్తుదారు - కేజ్రీవాల్‌పై ఎటువంటి ఆరోపణలు లేవని చెప్పలేము. దరఖాస్తుదారుపై విచారణకు తగిన కారణం ఉందని బెంచ్ పేర్కొంది.


పరిజ్ఞానం

## ఇండో-రష్యన్ సంయుక్తంగా రైఫిల్స్ తయారి

భారతదేశంలో ఏకే -203 రైఫిల్స్‌ను దేశీయ పరిజ్ఞానంతో తయారుచేయాలని ఇండో-రష్యన్ సంయుక్తంగా అంగీకరించాయి. భవిష్యత్తులో కూడా అవుట్‌పుట్‌ను పెంచవచ్చు, అధునాతన రైఫిల్స్‌ను తయారు చేయడానికి దాని ఉత్పత్తి సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయవచ్చు. ఇండో-రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉత్తరప్రదేశ్‌లోని కోర్వాలో ఈ రైఫిల్స్ కలాష్నికోవ్ అసాల్ట్ రైఫిల్స్‌ను ఉత్పత్తి చేయడం ప్రారంభించిందని రష్యాలోని రోసోబోరోనెక్స్‌పోర్ట్ డైరెక్టర్ జనరల్ అలెగ్జాండర్ మిఖీవ్ తెలిపారు.

భారత్‌తో మూడు యుద్ధాలు చేసి గుణపాఠం నేర్చుకున్నాం. భారత్‌తో శాంతిని కోరుకుంటున్నాం. కశ్మీర్ వంటి సమస్యలను శాంతియుతంగా చర్చించుకుందాం.
-షెహబాజ్ షరీఫ్, పాకిస్థాన్ ప్రధాని





LISTEN

శ్రీలంక ఆహ్వానం మేరకు దలైలామ పర్యటనకు శ్రీకారం చుట్టారు. దీనిని చైనా వ్యతిరేకిస్తూ దలైలామాను రానివ్వొద్దంటూ శ్రీలంకకు సూచనలు చేసింది.

# దలైలామాను శ్రీలంకకు రానివ్వొద్దు చైనా రాయబార కార్యాలయం సూచన

టిబెట్ ఆధ్యాత్మిక నాయకుడు దలైలామా శ్రీలంక పర్యటనను చైనా వ్యతిరేకించింది. దివాలా తీసిన ద్వీప దేశంతో ద్వైపాక్షిక సంబంధాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో దలైలామా శ్రీలంక పర్యటనకు శ్రీకారం చుట్టారు. శ్రీలంకలో దలైలామా పర్యటన ఇంకా ఖరారు కాలేదు. చైనా రాయబార కార్యాలయ ఉన్నతాధికారి కాండీ సెంట్రల్ పట్టణంలోని శక్తిమంతమైన బౌద్ధ పీఠాధిపతులను కలిశారు. సందర్శనకు ఇంకా తేదీలు ఖరారు కాలేదని రాయబార కార్యాలయం నుంచి ఒక ప్రకటన తెలిపింది. టిబెట్ స్వయం ప్రతిపత్తి ప్రాంతం సహా చైనా ప్రభుత్వం, ప్రజలు దలైలామాను ఏ విదేశీ దేశం ఏ పేరుతోనైనా స్వీకరించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తారని 'చార్జ్ డి'అఫైర్స్ హు వీ పేర్కొన్నారు, ఎందుకంటే 14వ దలైలామా పూర్తిగా సాధారణ సన్యాసి కాదని, క్లెయిమ్, కానీ ఫ్యూడల్ సెర్ఫోడమ్ అధిపతని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చైనా-శ్రీలంక ఒకరికొకరు దృఢంగా మద్దతు ఇస్తున్నాయని హు ఉద్ఘాటించారు. 87 ఏళ్ల వృద్ధుడిని మతపరమైన వ్యక్తిగా మారువేషంలో ఉన్న రాజకీయ నాయకుడని రాయబార కార్యాలయం నిందించింది. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న దలైలామాను ఇటీవల బుద్ధగయలో శ్రీలంకకు చెందిన కొంతమంది బౌద్ధ మత గురువులు కలిశారు.ఆయన్ని శ్రీలంక పర్యటనకు ఆహ్వానించారు. అందుకు దలైలామా అంగీకరించారు. ఇది చైనాకు ఆగ్రహాన్ని కలిగించే చర్యగా భావిస్తున్నారు. 1956 నుంచి దలైలామా భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్నారు.

సంక్షిప్తం

## పాక్ హోదా రద్దుకు నాటో నిర్ణయం

నాటోయేతర ప్రధాన మిత్రదేశంగా పాకిస్థాన్‌కు ఉన్న హెూదాను రద్దు చేసే దిశలో నాటో దేశాలు కదులుతున్నాయి. నాట్యోయేతర మిత్రపక్ష హెూదాను ఎందుకు తొలగించకూడదో తెలియజేసేందుకు ఇస్లామాబాద్‌కు కొన్ని షరతులతో కూడిన ధ్రువీకరించేందుకు అవసరమయ్యే చట్టాన్ని అమెరికా శాసనసభ్యుడు ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టారు. ఆరిజోనాలోని ఐదవ కాంగ్రెషనల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ సభ్యుడు ఆండీ బిగ్స్ బిల్లు (హెచ్ఆర్80) ప్రవేశపెట్టారు.

## రాజీనామాకు జెలెన్స్కీ సహాయకుడు సంసిద్ధత

ఉక్రెయిన్ డ్నిప్రో నగరంలో రష్యా క్షిపణుల దాడుల్లో 44 మంది మరణించిన నేపథ్యంలో సలహాదారుడు ఒలెక్సీ అరెస్టోవిచ్ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగడంతో ఆయన రాజీనామాకు సిద్ధపడ్డారు.డ్నిప్రోలో దాడి జరిగిన కొద్దిసేపటికే ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో, రష్యన్ క్షిపణిని ఉక్రెయిన్ వైమానిక రక్షణ వ్యవస్థతో ఢీకొట్టిందని, తొమ్మిది మందితో కూలిపోయిందని ఒలెక్సీ అరెస్టోవిచ్‌ను తొలగించాలని ఉక్రేనియన్ చట్టసభ సభ్యులు డిమాండ్ చేశారు.



రోజంతా మద్యం తాగడం వంటి అనారోగ్యకర ఆహార అలవాట్ల కారణంగా ఉత్తరకొరియా అధినేత కిమ్ జొంగ్ ఉన్ ఆరోగ్యం దెబ్బతిన్నదని వార్తలు వస్తున్నాయి. ఇటీవలే 39వ బర్త్‌డే జరుపుకున్న కిమ్‌కు వయస్సు మీదపడుతుందనే బెంగ ఎక్కువైనట్లుగా ఉందని దక్షిణకొరియా రాజధాని సియోల్‌లో ఉంటున్న ఉత్తర కొరియా విద్యావేత్త డాక్టర్ చొయ్ జిన్‌వూక్ అంటున్నారు.

అప్రమత్తం

## సాంకేతిక లోపంతో దిగిన క్వాంటాస్ విమానం

ఆక్లాండ్ నుంచి సిడ్నీకి 100 మంది ప్రయాణికులతో వెళ్తున్న క్వాంటాస్ విమానం ఇంజన్‌లో సమస్య తలెత్తడంతో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఆక్లాండ్ నుంచి ఫ్లైట్ క్యూఎఫ్ 144 విమానాశ్రయానికి చేరుకోగానే పారా మెడిక్స్‌ను పిలిపించారని అంబులెన్స్ సర్వీస్ ప్రతినిధి చెప్పారు.




పరిష్కార దిశగా

## వీసా వెయిటింగ్ సమస్యపై అమెరికా సానుకూలం

భారతదేశంలో సుదీర్ఘ వీసా నిరీక్షణ సమయాన్ని తొలగించడానికి అమెరికా ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో కాన్సులర్ అధికారుల క్యాడర్‌ను దేశానికి పంపడం, జర్మనీకి దూరంగా ఉన్న ఇతర విదేశీ రాయబార కార్యాలయాలను తెరవడం వంటివి ఉన్నాయి. మొదటిసారి వీసా దరఖాస్తుదారుల కోసం, ముఖ్యంగా బి1, బి2 కేటగిరీల కింద దరఖాస్తు చేసుకునే వారి కోసం సుదీర్ఘ నిరీక్షణ వ్యవధిపై భారత్‌లో ఆందోళనలు పెరుగుతున్నాయి.

# చిత్రం

చైతన్యరథం

https://www.telugudesam.org/

"దక్షిణాదిలోని టాలీవుడ్ అనే చిన్న పరిశ్రమకు చెందిన మేము 'ఆర్ఆర్ఆర్' కారణంగా ఈ స్థాయికి చేరుకోవడం. ఈ చిత్రం గ్లోబల్ సినిమాగా పేరు సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది"

\- ఎన్టీఆర్







24

జనవరి 24వ తేదీన ఆస్కార్స్ తుది నామినేషన్ల జాబితాను రిలీజ్ చేస్తారు. నాటునాటు పాటకు ఆస్కార్ దక్కే అవకాశాలు ఉన్నట్లు వినిపిస్తున్నాయి.



## సెట్స్‌లోకి 'భోళా శంకర్'

'వాల్తేరు వీరయ్య' చిత్రంతో హిట్‌ను తన ఖాతాలో వేసుకున్న చిరంజీవి తాజా చిత్రం 'భోళా శంకర్' సెట్‌లో అడుగుపెట్టారు. మెహర్ రమేష్ దర్శకత్వంలో ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా కొత్త షెడ్యూల్ హైదరాబాద్‌లో వేసిన కోల్‌కతా సెట్‌లో సోమవారం ప్రారంభమైంది. చెల్లెలు సెంటిమెంట్ ప్రధానంగా కోల్‌కతా నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. చిరంజీవి సోదరిగా కీర్తి సురేష్ నటిస్తున్నది. తాజా షెడ్యూల్‌లో చిత్ర ప్రధాన తారాగణం పాల్గొనగా కీలక సన్నివేశాల్ని తెరకెక్కించబోతున్నారు. తమన్నా, రఘుబాబు, రావు రమేష్, మురళీశర్మ, రవిశంకర్, వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: డడ్లీ, కథా పర్యవేక్షణ: సత్యానంద్, సంభాషణలు: మామిడాల తిరుపతి, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: మెహర్ రమేష్.

## సియాటిల్ క్రిటిక్స్ అవార్డు గెలుచుకున్న ఆర్ఆర్ఆర్

అంతర్జాతీయ వేదికలపై ఆర్ఆర్ఆర్ ఫిల్మ్ ఇరగదీస్తోంది. ఆ ఫిల్మ్ వరుసగా అవార్డులను గెలుచుకుంటోంది. గోల్డెన్ గ్లోబ్స్, క్రిటిక్స్ ఛాయిస్ అవార్డులను సొంతం చేసుకున్న ఆర్ఆర్ఆర్ ఇప్పుడు సియాటిల్ క్రిటిక్స్ అవార్డును కూడా కైవసం చేసుకున్నది. బెస్ట్ యాక్షన్ కొరియోగ్రఫీ కేటగిరీలో ఆ అవార్డు దక్కింది. ఈ ఏడాదికి సంబంధించిన అవార్డులను జనవరి 17వ తేదీన ప్రకటించారు. ప్రేమ్ రక్షిత్, దినేశ్ క్రిష్ణనన్‌లు కొరియోగ్రఫీ చేయగా, విక్కీ ఆరోరా, ఇవాన్ కోస్టాడినోవ్, నిక్ పావెల్, రాయిచో వాసిలేవ్‌లు స్టంట్ కోఆర్డినేటర్లుగా చేశారు. జూనియర్ ఎన్టీఆర్, రాంచరణ్ నటించిన ఆర్ఆర్ఆర్ ఆస్కార్స్ 2023లో మొత్తం 14 కేటగిరీలకు దరఖాస్తు చేసుకుంది.

# క్రీడలు

భారత్, న్యూజిలాండ్ మధ్య 2వ వన్డే మ్యాచ్ జనవరి 21న జరగనుంది.



## ఆస్ట్రేలియన్ ఓపెన్: డిఫెండింగ్ ఛాంపియన్ నాదల్‌కు చుక్కెదురు

రఫేల్ నాదల్‌కు ఆస్ట్రేలియన్ ఓపెన్ 2023లో చుక్కెదురైంది. మరోసారి టైటిల్ సాధించాలని బరిలోకి దిగిన నాదల్ రెండో రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టాడు. అమెరికాకు చెందిన మెకంజీ మెక్‌డొనాల్డ్ చేతిలో 6-4, 6-4, 7-5 తేడాతో నాదల్ ఓడిపోయాడు. ఫ్రాన్సిస్ టియాఫో (యూఎస్ ఓపెన్ 2022 రెండో రౌండ్), టామీ పాల్ (పారిస్ మాస్టర్స్ 2022, తొలి రౌండ్), టేలర్ ఫ్రిట్జ్ (ఏటీపీ వరల్డ్ టూర్ ఫైనల్స్ గ్రూప్ స్టేజ్)పై నాదల్ ఓటమి తప్పలేదు.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా ఉమెన్ x సౌతాఫ్రికా ఉమెన్

(ఉ.9.00 నుంచి)

# శుభ్‌మన్ గిల్ డబుల్ సెంచరీ న్యూజిలాండ్‌కు భారీ టార్గెట్




ఉప్పల్‌లో న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలో టీమ్‌ఇండియా అదరగొట్టింది. ఓపెనర్ శుభ్‌మన్ గిల్ కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీ బాదాడు. 145 బంతుల్లోనే అతను రెండొందలు సాధించాడు. ఫెర్గూసన్ బౌలింగ్‌లో వరుసగా హ్యాట్రిక్ సిక్స్‌లు బాదాడు. తన కళాత్మక షాట్లతో ఉప్పల్ స్టేడియాన్ని హోరెత్తించాడు. అతని ఇన్నింగ్స్‌లో 19 ఫోర్లు 8 సిక్సర్లు ఉన్నాయి. దాంతో భారత్ నిర్ణీత ఓవర్లలో భారీ స్కోర్ చేసింది. అంతకుముందు గిల్ సిక్సర్‌తో 150కి చేరువయ్యాడు. వాషింగ్టన్ సుందర్‌తో కలిసి ఆరో వికెట్‌కు 43 పరుగులు జోడించాడు. తన అద్భుత ఆట తీరుతో శుభ్‌మన్‌గిల్ (208) వన్డేల్లో డబుల్ సెంచరీ చేయడంతో కివీస్ ముందు భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. నిర్ణీత 50 ఓవర్లలో భారత్ 8 వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. రోహిత్ (34), సూర్యకుమార్ (31), హార్దిక్ (28) కాస్త ఫర్వాలేదనిపించారు. కివీస్ బౌలర్లలో మిచెల్, షిప్లీ చెరో 2 వికెట్లు తీయగా.. ఫెర్గూసన్, టిక్నర్, శాంట్నర్ తలో వికెట్ పడగొట్టారు.

# తెలంగాణ






దేవుడు పంపిన దైవదూత ఎన్టీఆర్. ఆయన స్మృత్యర్థమే 1997లో ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశాం. ఎన్టీఆర్ దీవెనలతోనే నిర్విఘ్నంగా ట్రస్ట్ సేవలను కొనసాగిస్తున్నాం.
–నారా భువనేశ్వరి. మేనేజింగ్ ట్రస్టీ ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్

## పతనమవుతున్న నైతిక విలువలు: నారా భువనేశ్వరి ఆవేదన

నైతిక విలువలు పతనమై ప్రజాస్వామ్య భావనలు క్షీణిస్తున్న ప్రస్తుత పరిస్థితులో నాయకత్వం అనేది కేవలం స్వార్థానికి. స్వలాభం కోసంగా మారడం బాధాకరమని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆవేధన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన. మెగా వైద్య శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్ భౌతికంగా దూరమైనా తెలుగుజాతి గుండెల్లో సజీవంగా ఉన్నరన్నారు. సామజిక న్యాయం కోసం ఎన్టీఆర్ చేసిన పోరాటాన్ని ప్రపంచమంతా మెచ్చిందని చెప్పారు. టీటీడీపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో బడుగు. బలహీన వర్గాలకు ఎన్టీఆర్ రాజకీయంగా పెద్ద పీట వేశారని చెప్పారు. అభివృద్ధి ఫలాలను ఆయా వర్గాలకు చేరే విధంగా చంద్రబాబు కృషి చేశారన్నారు.






## రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ హీరోనే: నందమూరి బాలకృష్ణ

సినీ రంగంలోనే కాకుండా. రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ హీరోగా గుర్తింపు పొందారని టీడీపి పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్టీఆర్. బసవ తారకం విగ్రహాలకు బాలకృష్ణ నివాళి అర్పించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్.ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకు వచ్చారని చెప్పారు. పేద. బడుగు. బలహీన వర్గాలను ఆదుకునేందుకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు జరిపారన్నారు. ప్రాంతాల మధ్య విబేధాలు చూపకుండా ప్రతి ఒక్కరినీ సమదృష్టితో చూశారని చెప్పారు. ఎన్టీఆర్ ఒక నటనాలయం అని. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ సినిమా రంగంలో మహారాజులా వెలుగొందారని తెలిపారు. పౌరాణికాలు ప్రాణాలు పోసుకుంటే. జానపదాలు జావలీలు పాడాయి అన్న రీతిలో ఎన్టీఆర్ సినీరంగంలో రాణించారని చెప్పారు. దేశంలో ఎన్టీఆర్‌లా నటనలో ప్రయోగాలు చేసిన వ్యక్తి మరొకరు లేరని ఆయన పేర్కొన్నారు. సినీ రంగంలో రాణిస్తున్న తరుణంలోనే ఎన్టీఆర్ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో జి ఎస్ ఆర్ ప్రసాద్. గడ్డం దశరథరామిరెడ్డి. శ్రీభరత్ మూతుకుమిల్లి. ఆర్ వి ప్రభాకరరావు. టి ఎస్ రావు. ఫణికోటేశరరావు. కల్పనా రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

### సంక్షిప్తం

**అవిష్కరణ**

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవనలో తెలంగాణ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలండర్‌ను టిటిడిపి అధ్యక్షుడు కాసాని ఆవిష్కరించారు.

**అన్నదానం**

వనపర్తిలోని సోమాసూద్ వృద్ధాశ్రమంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ ఆశోక్. ఎన్ శారద. గౌస్. దస్తగిర్ తదితరులు పాల్గొన్నారు.

**పంపిణి**

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ తెలుగు యువత ఆధ్వర్యంలో చీరల పంపిణి జరిగింది. కార్యక్రమంలో పోతరాజు అనిల్ కుమార్. పార్లపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### వర్ధంతి

చండూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీటీడిపి రాష్ట ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్. ఎర్రజల్ల లింగయ్య. మక్కిన అప్పారావు. ఏర్పుల సుదర్శన్. గోసుకొండ వెంకటేష్. ఎండీ షరీఫ్. రావెల ఆంథోని. గంట అంజయ్య. కావలి బక్షం. ఎస్ నరసింహ. ఎం పాపయ్య. కె యాదయ్య. జేమ్స్. జి మురళి తదితరులు పాల్గొన్నారు.



LISTEN

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన నందమూరి బాలకృష్ణ. కాసాని జ్ఞానేశ్వర్. నందమూరి సుహాసిని తదితరులు

**అమరజ్యోతి**

## హైదరాబాద్‌లో ఎన్టీఆర్ అమరజ్యోతి ర్యాలీ



హైదరాబాద్ రసూల్ పురాలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి బుధవారం 'ఎన్టీఆర్ అమరజ్యోతి ర్యాలీ' నిర్వహించారు. తెలంగాణ టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణ. కాసాని వీరేష్ ముదిరాజ్‌లు ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ భవన్‌లో రక్తదాన. మెగా వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు. నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**వర్ధంతి**

## ఎన్టీఆర్ వల్లే రాజకీయాల్లోకి: కాసాని

ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకొని తెలంగాణ రాష్ట వ్యాప్తంగా 30 రోజులపాటు రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు టీటీడీపి అధ్యక్షులు కాసాని తెలిపారు. ఎన్టీఆర్‌కు ఘనంగా నివాలర్పించి. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణకు మారుపేరని అన్నారు. గతంలో ఎన్టీఆర్ ఇచ్చిన అవకాశం వల్లే తనలాంటి వాళ్ళ రాజకీయాలలోకి రాగలిగాను.